క్లుప్తంగా

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు



పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

పి.గన్నవరం: కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. జి.పెదపూడి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఆయన ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంగేటి అన్నవరం అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిట్టిబాబు మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి జగన్ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా వాణిజ్య విభాగం నాయకుడు మంతెన రవిరాజు, ఎంపీటీసీ సభ్యుడు పల్లి మోషే, యూత్ నాయకుడు కొండేటి స్టాలిన్‌బాబు, మండల జేసీఎస్ కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సాయం



అగ్ని ప్రమాద బాధితులకు సాయం అందిస్తున్న సభ్యులు

పి.గన్నవరం: నరేంద్రపురంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన నేలపూడి సత్యనారాయణ కుటుంబానికి రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం సాయం అందించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశాలతో బాధిత కుటుంబానికి వంట సామగ్రి, నిత్యావసర సరుకుల కిట్లు, బియ్యం, కూరగాయలు, టార్పాలిన్లను ఎస్సై హరికోటి శాస్త్రి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బీర వెంకమాంబ, ఎంపీటీసీ కొక్కిరి లక్ష్మి, వీఆర్వో రమేష్, రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు బాలరాజు, కోరుకొండ జాన్, నాయకులు నేలపూడి ఆనందరావు, కేదాసి చిన్న, వరిగేటి రత్నం తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష

అయినవిల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ తాడి శ్రీవెంకటాచార్య శుక్రవారం అధికారులతో అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సిబ్బంది, వ్యవసాయశాఖ, సచివాలయ సిబ్బందితో సమీక్షించారు. కార్యక్రమంలో ఈఓ పీఆర్డీ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఎంతో మేలు



పాలగుమ్మిలో మహిళలతో కలసి ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీఏ అధికారులు

రాజోలు: ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో మేలు జరుగుతుందని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ వి.శివశంకర్ ప్రసాద్ అన్నారు. పాలగుమ్మి గ్రామంలో ఏపీసీఎన్ఎఫ్ ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ, వైఎస్సార్ క్రాంతి పథం, మండల, గ్రామ సమాఖ్య మహిళలకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, ఉత్పత్తులపై శుక్రవారం అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా పాలగుమ్మిలో సాగు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పెరటి తోటల పెంపకం తదితర అంశాలను వివరించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు కె.దుర్గాభవానీ, ఏపీసీఎన్ఎఫ్ అడిషనల్ డీపీఎం సత్యనారాయణ, ఏఓ శ్రీనివాస్, ఏపీఎం ఎస్తేరు లీల, సీసీ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో సర్వ మతాలకు గౌరవం



క్రిస్మస్ వేడుకల్లో ప్రసంగిస్తున్న శ్రావణ్‌కుమార్

రాజోలు: ప్రజాస్వామ్యంలో సర్వ మతాలను గౌరవించుకోవాలని రాజోలు సీనియర్ సివిల్ జడ్జి ఎం.ప్రమీలారాణి అన్నారు. శుక్రవారం రాజోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో న్యాయమూర్తులు ప్రమీలారాణి, హిమబిందు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సువార్తకులు శ్రావణ్‌కుమార్ క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట సుధాకర్, అడిషనల్ పీపీ దిగుమర్తి భాస్కరరావు, న్యాయవాదులు జి.స్టాలిన్, ఎడ్విన్ మైఖేల్, నీతిపూడి సత్యనారాయణ, బొంతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సర్వం సిద్ధం

- ముక్కోటికి ముస్తాబైన ఆలయాలు
- ప్రత్యేక క్యూలైన్లు
- వాడపల్లి వెంకన్న ఆలయంలో ఏర్పాట్లు



వాడపల్లిలో ముస్తాబవుతున్న ఆలయం

ఆత్రేయపురం: హిందూ పురాణ ప్రసిద్ధ సాంప్రదాయ పర్వదినాల్లో ప్రధానమైన వైకుంఠ ముక్కోటి ఏకాదశికి ఏర్పాటు పూర్తి చేశారు. శనివారం ఆలయాల్లో ప్రత్యేక దర్శనాలు కల్పించనున్నారు. ధనుర్మాసంలో పౌర్ణమి ముందు వచ్చే ఏకాదశిని వైకంఠ ముక్కోటి ఏకాదశిగా జరుపుకొంటారు. శనివారం ఉదయం నుంచే ఆలయాల్లో భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఇందుకు మండల పరిధిలోని ప్రసిద్ధ ఆలయాలను ముస్తాబు చేశారు. కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్లు చురుగ్గా చేశారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఏకాదశి శనివారం రావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి ఏడు శనివారాల నోము ఆచరించే భక్తులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. ఆమేరకు ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఆలయ ఈఓము దునూరి సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే పురాణ ప్రసిద్ధి చెందిన ర్యాలి శ్రీజగన్మోహినీకేశవస్వామి, మండల కేంద్రం ఆత్రేయపురం వేణుగోపాలస్వామి, శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయాలతో పాటు ఆత్రేయపురం, బొబ్బర్లంక గ్రామాల్లో ఉన్న అభయ హస్త



అయినవిల్లి నల్లచెరువు ఆలయంలో స్వామివారు

అంజనేయ స్వామి ఆలయాలను ముస్తాబుచేశారు. అలాగే మండల కేంద్రం ఆత్రేయపురం శ్రీకనక మహాలక్ష్మి, శ్రీమల్లమ్మ ఆలయాలు ముస్తాబ్ చేస్తున్నారు. ప్రసిద్ధ దేవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనాలకు, ప్రత్యేక పూజలు నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు

అయినవిల్లి: నల్లచెరువు అలిమేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి, అయినవిల్లి విఘ్నేశ్వరస్వామి వారి ఆలయంలో కొలువైన శ్రీదేవి, భూదేవి సమేత కేశవస్వామివారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించనున్నారు. శనివారం తెల్లవారుజాము నుంచి ఆలయ ప్రధానార్చకులు పెద్దింటి కృష్ణమాచార్యులు, రాధాకృష్ణ సత్యగణేష్ ఆధ్వర్యంలో జరుగుతాయని ఆలయ నిర్వాహకులు శుక్రవారం తెలిపారు.

ఆదర్శనీయుడు పీవీ రావు

మలికిపురం: దళిత ఉద్యమ నేత మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ పీవీ రావు ఆదర్శనీయుడని శాసనసభ్యులు రాపాక వరప్రసాదరావు అన్నారు. పీవీ రావు 18వ వర్థంతిని సందర్భంగా మలికిపురం పూలే అంబేడ్కర్ భవనంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ పీవీ రావు ఆదర్శనీయుడని, జాతి కోసం అహర్నిశలు కృషిచేసి జాతి ఐక్యతకు పాటుపడిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు బల్ల ప్రసన్నకుమారి ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతా రాజబాబు. బహుజన సమాఖ్య అధ్యక్షులు గెద్దం తులసి భాస్కరరావు, నల్లి శివకుమార్ నాయకులు గెద్దం ఫిలిప్ రాజు, కె.మార్టిన్, దేవ రాజేంద్రప్రసాద్, కలగత ఏసురత్నం నల్లి ప్రసాద్‌రావు తాడి వర్మ, వెంకట్, గెద్దం సింహ, కడలి నాగేశ్వరరావు, కలగత బుల్లియ్య, నల్లి సత్య, పేయ్యల చిట్టిబాబు, తాడి సహదేవ్, సోమిసెట్టి మురళి పాల్గొన్నారు.

పీవీ రావు ఆశయాల ముందుకు తీసుకువెళ్తాం

మామిడికుదురు: మాలమహానాడు వ్యవస్థాపకుడు పీవీ రావు 18వ వర్ధంతిని మామిడికుదురు బస్టాండ్ కూడలిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మామిడికుదురు మండల అంబేడ్కర్ యువజన సంక్షేమ సంఘం, మాల మహానాడు ఆధ్వర్యంలో దళిత నేతలు పీవీ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీవీ రావు ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తామని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొంతు మణిరాజు పేర్కొన్నారు. కార్యక్రమంలో కలిగితి పళ్లంరాజు, మట్టా సత్తిబాబు, జాలెం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



మలికిపురంలో పీవీ రావు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు

ఆ వార్తల్లో నిజం లేదు

అలమూరు: వైఎస్సార్ సీపీతో తనకు విడదీయరాని బంధం ఉందని, సీఎం వైఎస్ జగన్ అంటే తనకు ఎనలేని అభిమానమని, జీవితాంతం ఆ పార్టీలోనే కొనసాగుతానని పినపళ్ల మాజీ సర్పంచ్, సీనియర్ బీసీ నేత కోట అప్పారావు (బూరయ్య) తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి ఆయన «సాక్షి»తో మాట్లాడారు. తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు అవాస్తవమన్నారు. కుటుంబం లాంటి వైఎస్సార్ సీపీలో నేతల మధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడడం సహజమన్నారు. వాటిని సాకుగా చూపి నా ప్రమేయం లేకుండా రాజీనామా వార్తలు ప్రచారం చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ ఆయన వెన్నంటి ఉంటానని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి విజయానికి అహర్నిశలు శ్రమించి గత ఎన్నికల మాదిరిగానే స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి తమ గ్రామంలో అత్యధిక మెజారిటీ సాధిస్తామని మాజీ సర్పంచ్ బూరయ్య పేర్కొన్నారు.



కోట బూరయ్య

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



పాఠశాలలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

సఖినేటిపల్లి: ప్రభుత్వం అందించిన బైజుస్ కంటెంట్ ట్యాబ్‌లను శుక్రవారం ఉయ్యూరువారి మెరక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎంపీపీ వీరా మల్లిబాబు, వైస్ ఎంపీపీ రుద్రరాజు చినరాజా, సర్పంచ్ ఓగూరి రత్నకుమారి వీటిని అందజేశారు. ఎంఈవో–1, 2 డి.కిషోర్ కుమార్, మద్దాలి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ, మండల స్థాయిలో 537 ట్యాబ్‌లు వచ్చాయని, విద్యార్థులు అందజేశామన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కంతేటి వెంకట్రామరాజు, హెచ్ఎం డి.జగదీప్ కుమార్, నాయకులు ఉయ్యూరు పెదబాబు, కారుపర్తి భాస్కరరావు, ఇంజేటి విజయ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆడుదాం- ఆంధ్రపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ నాతిబుజ్జి

ఆత్రేయపురం: ఆంధ్రప్రదేశ్‌లో ఆడుదాం- ఆంధ్ర పేరుతో నిర్వహిస్తున్న మొట్టమొదటి రాష్ట్ర క్రీడా కార్యక్రమని ఎంపీడీఓ నాతిబుజ్జి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈనెల 26 నుంచి అన్ని సచివాలయాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈఓపీఆర్‌డి శ్రీనివాసరావు, పీఈటీ రవిరాజు, మండల పరిషత్ పర్యవేక్షకులు టివి సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహన

సఖినేటిపల్లి: మండలంలోని సఖినేటిపల్లిలంక, అంతర్వేదిపాలెం, సఖినేటిపల్లి గ్రామాల్లో ఓటర్లకు ఈవీఎంలపైన, వీవీప్యాట్ల మెషీన్లపైన అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో ఏఈఆర్వో, తహసీల్దారు వై.రామ కుమారి పర్యవేక్షణలో సెక్టోరల్ ఆఫీసర్లు జె.శ్రీనివాస్, పి.వి.నరసింహరావు, కె.సూర్యనారాయణ, తహసీల్దారు కార్యాలయం స్టాఫ్ టి.విష్ణుమూర్తి నిర్వహించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

రావులపాలెం: మండలంలోని వివిధ చర్చిల్లో క్రిస్మస్ పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈతకోటలోని బేతని విద్యాసంస్థలు, లిథియా కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం కేకు కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గొల్లపల్లి శ్రీధర్, ప్రిన్సిపాల్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శిగా అన్వర్

సఖినేటిపల్లి: వైఎస్సార్ సీపీ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శిగా సఖినేటిపల్లికి చెందిన షేక్ అన్వర్ శుక్రవారం నియమించారు. ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి అధికారికంగా ఉత్తర్వులు వచ్చినట్టు అన్వర్ అన్నారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



షేక్ అన్వర్

సీఎం జగన్‌తోనే గ్రామ స్వరాజ్యం సాధ్యం

- ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు
- లక్కవరంలో గడపగడపకూ మన ప్రభుత్వం

మలికిపురం: స్వాతంత్ర్య సమరయోధులు కళలు గన్న గ్రామ స్వరాజ్యస్థాపన సీఎం జగన్‌తోనే సాధ్యమవుతుందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. లక్కవరం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్ రెడ్డి నిరంతర సంక్షేమ పాలన అందిస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికలలో కూడా మరొక సారి జగన్‌నే సీఎంగా గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బల్ల ప్రసన్న కుమారి, ఎంపీపీ వీరా మల్లిబాబు, వైస్ ఎంపీపీ రుద్రరాజు చినరాజా, మంగెన సింహాద్రి, ముదునూరి విష్ణుమూర్తి రాజు, శ్రీనివాసరాజు, కొడవటి దొరబాబు, రొక్కాల వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



లక్కవరంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

జగన్‌తోనే సుపరిపాలన

పి.గన్నవరం: గ్రామ సచివాలయాల ఏర్పాటుతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. బెల్లంపూడి గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. సర్పంచ్ బండి మహాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిట్టిబాబు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా జగన్ పని చేస్తున్నారని అన్నారు. మహాలక్ష్మి సేవాసమితి సభ్యుడు బండి రమేష్, మండల జేసీఎస్ కన్వీనర్ దొమ్మేటి దుర్గారావు, పీఆర్ జేఈ కె.ఆనందకుమార్, పార్టీ నాయకులు చింతా నాగేశ్వరరావు, అప్పన వెంట్రిబాబు, సురేష్, కుడుపూడి రాము తదితరులు పాల్గొన్నారు.



గ్రామ సచివాలయ భవన ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

ఎస్సైలుగా ఎంపికైన అక్కాచెల్లెళ్లకు అభినందన



అక్కా చెల్లెళ్లను అభినందిస్తున్న డీఎస్పీ మోకా సత్తిబాబు దంపతులు

మలికిపురం: గ్రామానికి చెందిన అక్కా చెల్లెళ్ల కడలి రేవతి, కడలి కరుణలను విజయవాడ డీఎస్పీ మోకా సత్తిబాబు- రమాదేవి దంపతులు అభినందించారు. ఇటీవల విడుదలైన సివిల్ ఎస్సై ఫలితాల్లో వీరు ఎస్సైలుగా ఎంపికయ్యాయి. సత్తిబాబు ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్లో వీరు కోచింగ్ తీసుకుని ఉన్నత స్థానాలు పొందారన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ కెరీర్‌ను తీర్చి దిద్దుకోవాలని సత్తిబాబు సూచించారు. కార్యక్రమంలో గెద్దం తులసీ భాస్కరరావు, గుబ్బల బాబ్జి, చెల్లుబోయిన శ్రీనివాస్, కోళ్ల వేణు, రాపాక మహేశ్, నేతల నాని, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధిలో ముఖ్యమంత్రికి సాటిలేరు

ఆలమూరు: రాష్ట్రంలోని పేద బడుగు, బలహీన వర్గాల సంక్షేమాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి దేశంలో మరెవ్వరూ సాటిలేరని ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, జెడ్పీటీసీ తోరాటి సీతా మహాలక్ష్మి అన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మండలంలోని చెముడులంక గ్రామ సచివాలయం-2లో శుక్రవారం జరిగింది. ఈసందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గృహసారధులు తదితరులు గ్రామ వలంటీర్లతో కలిసి గ్రామంలో పర్యటించారు. గత నాలుగేన్నర కాలంలో రూ కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ దొండపాటి చంటి, మాజీ సర్పంచ్ బుడ్డిగ వీర వెంకట్రావు, నాగిరెడ్డి సత్యనారాయణ, ఉప సర్పంచ్ దొండపాటి చంటి, గ్రామ కార్యదర్శి యు.రేణుక, ఎంపీడీఓ కె.జాన్‌లింకన్, అడబాల వీర్రాజు, బులిరెడ్డి, తమ్మన హరికృష్ణ, అడబాల శ్రీనివాసు, మోటూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



చెముడులంకలో ప్రజలకు పథకాలు వివరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

విత్తనాల పంపిణీ



కూనవరంలో విత్తనాలు అందజేస్తున్న శాస్త్రవేత్తలు

రాజోలు: చౌడు నేలలకు మేలైన వరి విత్తనాలను అమలాపురం ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు శుక్రవారం పంపిణీ చేశారు. కూనవరం గ్రామంలో ఏర్పాటు చేసిన సదస్సులో ప్రధాన శాస్త్రవేత్త వి.గౌరి, శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్‌కుమార్ రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు మంచి దిగుబడి ఇచ్చే వరి విత్తనాలు ఎంటీయూ–1156, 1121, 1293 రకాల గురించి వివరించారు. ముఖ్యంగా నేల స్వభావాన్ని గుర్తించి విత్తన ఎంపిక చేసుకోవాలన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై దృష్టి

మలికిపురం: రోటరీ ఇంటర్నేషనల్ 3020 డిస్ట్రిక్ సమావేశం దిండిలో శుక్రవారం జరిగింది. రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావు అధ్యక్షత వహించగా రోటరీ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ గవర్నర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో గత జులై నుంచి ఇంతవరకు చేసిన సేవా కార్యక్రమాలపై చర్చించారు. రోటరీ క్లబ్బుల పరిస్థితులు సేవా కార్యక్రమాలపై అసిస్టెంట్ గవర్నర్లకు సూచనలు ఇచ్చారు. పోలియో నిర్మూలన, మొక్కల పెంపకం, పర్యావరణం పరిరక్షణపై శ్రద్ధతోపాటు రక్తదాన శిబిరాలు, ఇంకా సామాజిక సేవా కార్యక్రమాలు మిగిలి ఉన్న అర్ధ సంవత్సరం కాలములు మెరుగైన సేవలు సమాజానికి అందించాలని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావు సూచించారు. కార్యక్రమానికి డిస్ట్రిక్ట్ గవర్నర్ నామిని(2024- 25) డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, డీజీఎస్‌డీ డి.శ్రీరామ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎం భాస్కరరావు, శరత్ చంద్ర, పాస్ట్ గవర్నర్ జీ విశ్వనాథ్, ట్రైనర్ ఎంవీ ప్రసాద్ అసిస్టెంట్ గవర్నర్స్ తోట శ్రీనివాస్, నల్లి శివకుమార్, రాజేష్ మరియు వివిధ జిల్లా అసిస్టెంట్ గవర్నర్లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న రొటేరియన్లతో డిస్ట్రిక్ట్ గవర్నర్ సుబ్బారావు

క్యాన్సర్ బాధితురాలికి సాయం



బాధితురాలి తల్లి దేవికి సాయం అందజేస్తున్న కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ సభ్యులు

రావులపాలెం: క్యాన్సర్‌తో బాధపడుతున్న బాలికకు స్థానిక కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ సభ్యులు శుక్రవారం రూ.17 వేలు ఆర్థిక సాయం అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లా ఆచంట మండలం పెనుమంచిలి గ్రామానికి చెందిన శీలం దివ్య కాలేయ క్యాన్సర్‌తో బాధపడుతోంది. హైదరాబాద్‌లో చికిత్స చేయించుకుంటోంది. పేద కుటుంబం కావడంతో స్థానిక కాశీ అన్నపూర్ణ సేవా సంస్థను సాయమందించింది.

గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవలు అభినందనీయం

రాజోలు: గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవా సంస్థ సేవలు అభినందనీయమని రాజోలు తాలూకా శెట్టిబలిజ సంఘ అధ్యక్షుడు దొమ్మేటి ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం రాజోలు సంఘ భవనంలో అభినందన సభ జరిగింది. ఇటీవల హైదరాబాదుకు చెందిన మయూరి ఆర్ట్స్ సంస్థ గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సంస్థ సేవలను గుర్తించి 10 విభాగాల్లో 10 అవార్డులను అందజేసిందన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు కట్టా భాస్కరరావు తరుపున సంఘ నాయకుడు గుబ్బల శ్రీనివాస్ ఈ అవార్డులను అందుకున్నారని వివరించారు. గల్ఫ్‌లో ఉపాధి కోసం వెళ్లిన యువకులు స్వగ్రామాల్లో ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ఆర్థిక సాయం చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి, ఎంపీపీ కేతా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అనచూరి రామపురుషోత్తం, సంఘ కార్యదర్శి గుబ్బల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



యువశక్తికి వచ్చిన అవార్డులు చూపిస్తున్న శెట్టిబలిజ సంఘ నాయకులు

శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



అంబాజీపేట జెడ్పీ హైస్కూల్‌లో 1729 అంకెలుగా ఏర్పడిన విద్యార్థులు



ముంజవరపుకొట్టు ఉన్నత పాఠశాలలో రామానుజన్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

అంబాజీపేట: గణిత బ్రహ్మ, ప్రపంచ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్‌ను ప్రతీ విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని హెచ్‌ఎం కడలి సాయిరామ్ అన్నారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా గణిత పండితుడు శ్రీనివాస్ రామానుజన్ జయంతిని అంబాజీపేట హైస్కూలులో శుక్రవారం నిర్వహించారు. తొలుత రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు 1729 అంకెల ఆకృతిని ఏర్పాటు చేశారు. తొండవరం జెడ్పీ హైస్కూల్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని హెచ్‌ఎం పి.వెంకటకేశవ చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ముంజవరపుకొట్టు పాఠశాలలో..

పి.గన్నవరం: రామానుజన్ జయంతి వేడుకలు ముంజవరపుకొట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్ఎం జి.రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత ఎగ్జిబిషన్‌ను రవికుమార్ ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. గణిత ఉపాధ్యాయులు ఎస్.కృపానందం, పి.కృష్ణ ప్రసాద్, ఉపాధ్యాయులు టి.శేషగిరి, బి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం పరిశీలన

ఆలమూరు: మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. ఆయా పీహెచ్‌సీ వైద్యాధికారులు డి.మల్లికార్జున, పి.భవానీశంకర్ ఆధ్వర్యంలో ఆరోగ్య, ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి ఇంట్లో నిల్వ నీరు ఉండకుండా తీసుకోవలసిన చర్యలను వివరించారు. భారీ ర్యాలీలు నిర్వహించారు. సీహెచ్‌ఓ పి.రాధాకృష్ణ, ఎంపీహెచ్‌ఈఓ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు ఏవివి.రాజా, బి.సూర్యనారాయణ, సూపర్‌వైజర్లు ఎం.శ్రీనివాసరావు, పి.శివప్రసాద్, పి.ఉమ, ఆర్.బాలమణి తదితరులు వైద్యసేవలను పర్యవేక్షించారు.